# జాతీయ ఉద్యాన ప్రదర్శనలో జిల్లా రైతులు

- ఉద్యాన, పట్టు పరిశ్రమ జిల్లా అధికారి ఎం వీ మధుసూదన్
- మంత్రి తుమ్మల చొరవతో 25 మందికి అవకాశం



5

కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్

శనివారం 01 మార్చి 2025 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# ఉత్కంఠగా టెన్నిస్ ఫైనల్స్..

- సింగిల్స్ టైటిల్ విజేత ఆథర్వ శర్మ
- డబుల్స్ టైటిల్ విజేతలుగా మాచర్ల, శర్మ
- విజేతలకు దక్కినరూ. 2.50 లక్షల ప్రైజ్ మనీ





వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి

శుక్రవారం ఖమ్మంలో ఉత్కంఠభరితంగా సాగిన జాతీయ టెన్నిస్ టోర్నమెంట్‌లో ఆథర్వ శర్మ ఛాంపియన్‌గా కిరీటం దక్కించుకున్నాడు–చల్లపల్లి రాధమ్మ మెమోరియల్ ఏఐటీఏ రూ. 2.5 లక్షల పురుషుల 2025 ర్యాంకింగ్ టోర్నమెంట్ లో మహారాష్ట్రకు చెందిన ఆథర్వ శర్మ విశేషమైన సహనంతో పురుషుల సింగిల్స్ టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. చల్లపల్లి రాధమ్మ మెమోరియల్ ఏఐటీఏ రూ.2.5 లక్షల పురుషుల ర్యాంకింగ్ టోర్నమెంట్ 2025 ఫైనల్‌లో, తమిళనాడు ఆటగాడు ఓగెస్ థేయ్జో జయప్రకాశ్‌ను 1-6, 6-3, 6-3 తేడాతో ఓడించి తన పోరాటపటిమను మరియు సరిగ్గా అనుసంధానించుకునే శక్తిని ప్రదర్శించాడు. ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా కొనసాగింది. జయప్రకాశ్ తొలి సెట్‌ను తేలికగా గెలుచుకున్నప్పటికీ, శర్మ తన ఆటలో సమయోచిత మార్పులు చేసుకొని తిరిగి మెరుగైన ప్రదర్శనను అందించి ఛాంపియన్‌గా నిలిచాడు. సింగిల్స్ బహుమతి ప్రదానోత్సవంలో ముఖ్య అతిథులుగా కిసాన్ ప్రాజెక్ట్స్ చైర్మన్ చల్లపల్లి శ్రీనివాస్ రావు, వీవీసీ గ్రూప్ చైర్మన్ వి వి రఘేంద్ర ప్రసాద్ పాల్గొని విజేతలకు బహుమతులను అందజేశారు. అలాగే, టోర్నమెంట్ డైరెక్టర్ కాశినేని అనిల్ కుమార్ మరియు ఇతర అతిథులు ఈ కార్యక్రమానికి మిగతా 2లో..

## ఖమ్మం ఇళ్ళ సమస్యను రాష్ట్ర సమస్యగా భావిస్తాం

- త్వరలో ముఖ్యమంత్రిని కూడా కలుస్తాం
- సమిష్టిగా పోరాడి జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలను సాధించుకుందాం
- టీయుడబ్ల్యుజె(ఐజెయు) రాష్ట్ర కార్యదర్శి కె. రాంనారాయణ
- ఉద్యమం ద్వారానే ఇళ్ళ స్థలాలను సాధించుకుందాం:ఆకుతోట ఆదినారాయణ
- జిల్లాలోని జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల కోసం పోరాడుద్దాం:పల్ల కొండల్ రావు

4





# విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా

- చిత్తశుద్ధితో పని చేయాలి
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

5

## అద్భుతం ఆ చిన్నారుల ఆలోచనలు

- ఆకట్టుకున్న సైన్స్ ప్రయోగాలు
- ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

4



## కోమటి నారాయణకు నివాళులు



**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్**

మండలంలోని మంగళగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కోమటి నారాయణ గుండెపోటుతో మరణించగా.. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ శుక్రవారం వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. మృతుడి భార్య, కుటుంబ సభ్యులు శివయ్య, వెంకట నరసయ్య తదితరులను ఓదార్చి.. అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. తొలినుంచి కాంగ్రెస్ పార్టీలో నిబద్ధతగా పనిచేసిన మంచి నాయకుడిని కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు.
ఈ కార్యక్రమంలో: కాంగ్రెస్ సీనియర్ నాయకులు వీరెల్లి ప్రసాద్, కొప్పుల చిన్న వెంకటయ్య, కన్నేటి అనిల్, కొప్పుల నాగేశ్వర రావు, పాతూరి మోహన్, దుర్గం కోటి తుపాకుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ఉత్కంఠగా టెన్నిస్ ఫైనల్స్..


(మొదటిపేజీ తరువాయి..)

హాజరయ్యారు.
పురుషుల సింగిల్స్ ఫైనల్ ఫలితాలు:
ఆథర్వ శర్మ (మహారాష్ట్ర) ఓడించాడు ఓగెస్ థేయ్జో జయప్రకాశ్ (తమిళనాడు) %-% 1-6, 6-3, 6-3 తేడాతో గెలిచారు.
మాచర్ల, శర్మ డబుల్స్ టైటిల్ విజేతలు
చల్లపల్లి రాధమ్మ మెమోరియల్ ఏఐటీఏ రూ. 2.5 లక్షల పురుషుల ర్యాంకింగ్ టోర్నమెంట్ 2025 పురుషుల డబుల్స్ ఫైనల్‌లో ఉత్కంఠభరితమైన పోటీ నెలకొంది. తెలంగాణ ఆటగాడు తీర్థ శశాంక్ మాచర్ల (టీఎస్) మరియు మహారాష్ట్ర ఆటగాడు ఆథర్వ శర్మ (ఎం హెచ్) సంయుక్తంగా డబుల్స్ టైటిల్‌ను గెలుచుకున్నారు. వారు ఢిల్లీకి చెందిన వన్ష్ బిష్ట్ (డీ ఎల్) మరియు ఒడిశాకు చెందిన దేబాసిస్ సాహూ (ఒడిస్సా) జోడిని 6-4, 6-4 సెట్ల తేడాతో ఓడించారు. ఈ ఉత్కంఠభరిత ఫైనల్‌కి, ఖమ్మం పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ప్రత్యేక



టాస్ నిర్వహించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. డబుల్స్ బహుమతి ప్రదానోత్సవంలో ముఖ్య అతిథిగా ఖమ్మం జిల్లా కలెక్టర్ శ్రీ ముజమ్మిల్ ఖాన్ పాల్గొని విజేతలకు ట్రోఫీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ స్పాన్సర్ శ్రీ చల్లపల్లి శ్రీనివాస్ రావు, టోర్నమెంట్ డైరెక్టర్ డాక్టర్ కాశినేని అనిల్ కుమార్, ఖమ్మం జిల్లా టెన్నిస్ అసోసియేషన్ సభ్యులు, చల్లపల్లి కుటుంబ సభ్యులు మరియు ఇతర అతిథులు పాల్గొన్నారు.

## జమ్మిబండ నారాయణ పాఠశాలలో అకాడమిక్ ప్రదర్శన





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

జమ్మిబండ నారాయణ పాఠశాలలో విద్యార్థులు వివిధ సబ్జెక్టులలో ఆకట్టుకునే ప్రాజెక్టులను ప్రదర్శించారు . ఈ అకడమిక్ ఫెయిర్ విద్యార్థులలో సృజనాత్మకతను పెంపొందించే విధంగా అందరికీ చిరస్మరణీయమైన అనుభూతిని కలిగించింది . ఈ కార్యక్రమంలో ఏజీఎం రాంకి , సెంచరీ స్కూల్స్ అధినేత ప్రభాకర్ సతీమణి గవర్నమెంట్ టీచర్ మాధవి , జెడ్ సి ఓ ప్రవీణ్ , ఆర్ ఐ క్రాంతి , ప్రిన్సిపల్ రేఖ , ఏ ఒ నరసింహారావు , పి ఈ టి రాము తదితరులు పాల్గొన్నారు.

# డిసిసి కార్యాలయంలో 62వ వర్ధంతి వేడుకలు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

ఉన్నత విలువలు ప్రదర్శించి దేశ, విదేశీ ప్రముఖుల ప్రశంసలు అందుకున్న గొప్ప యోధుడు బాబూ రాజేంద్రప్రసాద్ గారు చిరస్మరణీయుడు అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు కొనియాడారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో భారతదేశపు మొట్టమొదటి రాష్ట్రపతి, ప్రముఖ స్వాతంత్ర్యసమరయోధులు డాక్టర్ బాబురాజేంద్ర ప్రసాద్ 62 వ వర్ధంతి సందర్భంగా ముందుగా వారి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు. ఈ. సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బాబురాజేంద్రప్రసాద్ గారు భారతీయ రాజాకీయ నాయకునిగా భారత జాతీయ కాంగ్రెస్ లో స్వాతంత్ర్యోద్యమ కాలంలో చేరి, బీహార్ లో ప్రముఖ నాయకునిగా ఎదిగినారని, జాతిపిత మహాత్మాగాంధీ మద్దతుదారునిగా 1931 లో జరిగిన ఉప్పు సత్యాగ్రహం,1941 లో జరిగిన క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుశిక్ష అనుభవించారని, భారతరాజ్యాంగ ముసాయిదా సంఘానికి అధ్యక్షత వహించారని, 1950లో



భారతదేశం గణతంత్ర రాజ్యంగా అవతరించిన తరువాత రాజ్యాంగ పరిషత్తు ద్వారా భారతదేశపు మొట్టమొదటి రాష్ట్రపతిగా ఎన్నుకోబడి 1950 నుండి 1962 వరకు రాష్ట్రపతిగా కొనసాగారని, వారు రాష్ట్రపతిగా పక్షపాత దోరని లేకుండా వ్యవహరించేందుకుగాను కాంగ్రెసు పార్టీ రాజకీయాలనుండి వైదొలగి కొత్త సాంప్రదాయాన్ని నెలకొల్పారని, భారతదేశపు అభివృద్ధి కొరకు అహర్నిశలు కష్టపడి పనిచేశారని కొనియాడారు, అటువంటి మహనీయులు చూపిన బాటలో నడవటమే మనం వారికిచ్చే ఘన నివాళులు అని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా మహిళా, సేవాదళ్, మైనారిటీ అధ్యక్షులు దొబ్బల సౌజన్య గారు, సయ్యద్ గౌస్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, కార్పొరేటర్లు దుద్దుకూరి వేంకటేశ్వరరావు, రాపర్తి శరత్ గారు, కన్నం వైష్ణవిప్రసన్న, చామకూరి వెంకటనారాయణ, మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయ ణ గారు, మేంబర్ గజ్జెల్లి వెంకన్న, నగర, మైనారిటీ, ఎస్టీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ భేగ్, శంకర్ నాయక్, భూక్యా సురేష్ నాయక్, ఆలే సాయికిరణ్, నూకారపు వెంకటేశ్వరరావు, రజి భాయ్, ఫరీద్ ఖాద్రి, బలుసు లక్ష్మి ,భవాని,ఊరుకొండ చంద్రిక, యూసఫ్, జాకీర్, గోపాల్, బొమ్మ ఉదయ్, పర్వత శ్రీనివాస్, షేక్ పాషా, జెగ్రిపోతుల అంజనీ కుమార్, బచ్చలికూరి నాగరాజు,శేషురెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## కేంద్రం గ్రీన్ సిగ్నల్. మామునూరుకు విమానాశ్రయం

- **హర్షం వ్యక్తం చేసిన ఎంపీ రవిచంద్ర**



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**

వరంగల్ మామునూరు ఎయిర్పోర్ట్ కు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హర్షం వ్యక్తం చేశారు, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు కెసిఆర్ సూచనల మేరకు రాజ్యసభలో అనేకమార్లు కేంద్రానికి విజ్ఞప్తి చేసిన విషయాన్ని గుర్తు చేస్తూ ఇప్పటికీ 696 ఎకరాల భూసేకరణ పూర్తికాగా మరో 253 ఎకరాలు సేకరించి పనులు ముమ్మరం చేయవలసిందిగా కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ హర్షం వ్యక్తం చేశారు..

# "నానో యూరియా, నానో డి. ఏ. పి పై అవగాహనా సదస్సు

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఇఫ్కో కంపెనీ ఆధ్వర్యంలో నానో యూరియా, నానో డి.ఏ.పిపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు నానో ఎరువుల గురించి తెలుసుకొని వాడాలన్నారు మరియు ఇఫ్కో కంపెనీ వాళ్ళు ఇస్తున్న డ్రోన్ సర్వీసెస్ వాడుకోవాల్లేనారు ఇఫ్కో స్టేట్ మార్కెటింగ్ మేనేజర్ కృపశంకర్ మాట్లాడుతూ ఇఫ్కో నానో యూరియా ప్రపంచంలో మొదటిసారిగా ఇఫ్కో తీసుకోవచ్చిందన్నారు మరియు ఇఫ్కో ఇన్సూరెన్సు, నానో విలేజ్



గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్క్ఫెడ్ మేనేజర్ సునీత గారు, ఇఫ్కో జిల్లా మేనేజర్ నాగార్జున గారు, జిల్లా ఎరువుల అసోసియేషన్ అధ్యక్షులు నాగేంద్రం గారు ఉమ్మడి ఖమ్మం %ఢ% భద్రాద్రి జిల్లాల డీలర్స్ మరియు సొసైటీ సెక్రటరీలు పాల్గొన్నారు.

# యస్.బి.ఐ.టి. లో ఆలోచింపజేసిన జిల్లా స్థాయి ఐడియాథాన్








ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి

నేటి సమాజంలో మనం చూసేవన్నీ ఒక్కపుడు ఆలోచనలతోనే మొదలైయ్యాయని కలెక్టర్ ముజమీలాఖాన్ అభిప్రాయపడ్డారు. శుక్రవారం స్థానిక యస్.బి.ఐ.టి కళాశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి ఐడియాథాన్ కు ముఖ్య అతిధిగా పాల్గొన్న కలెక్టర్ విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ గతంలో వనరుల కొరత వల్ల ఆలోచనలు అమలుకు నోచుకోలేకపోయాయని, ఇపుడు ఆ పరిస్థితులు లేవని, ఇంటర్నెట్ యుగంలో ప్రపంచం ఓ కుగ్రామంలా మారిందని వారు తెలియజేసారు. వచ్చిన ఆలోచన పై పట్టుదలతో అడుగులు వేస్తే విజయం సిద్దిస్తుందని వారు సూచించారు. మానవ మేధస్సు ఓ కర్మాగారమని, ఆలోచనలు అందునుంచి ఉద్భవించే అద్భుతాలని వారు అభిప్రాయపడ్డారు. కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ ఓ అద్భుతమైన ఆలోచన ప్రపంచ గతినే మారుస్తుందని, ఇంటర్నెట్ అందుకు సాక్ష్యం అని వారు గుర్తుచేసారు. ఈ తరం విద్యార్థులు అన్ని రంగాలలో రాణిస్తున్నారని, రానున్న రోజులలో అద్భుతాలు సృష్టించగలరని



ఆశాభావాన్ని వ్యక్తం చేసారు. తెలంగాణా అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జి (టాస్క్) వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జిల్లా స్థాయి ఐడియాథాన్ స్పందనతో సమాజ శ్రేయస్సుకు ఉపయోగపడే ఎన్నో ఆలోచనలు పుట్టుకొచ్చాయని టాస్క్ రిలేషన్ షిప్ మేనేజర్ పి. దినేష్ తెలిపారు. పర్యావరణం, ఆరోగ్యం, విద్య, జీవనవిధానం మరియు వ్యవసాయ రంగాల పై వివిధ కళాశాలల విద్యార్థులు ప్రదర్శించిన ప్రజెంటేషన్స్ భావితరాలకు మార్గదర్శిగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు. జిల్లాస్థాయిలో 10 కళాశాలలు పాల్గొనగా 313 ఆలోచనలను పంపారని, అందులో 56 ఎంపిక చేయగా 186 మంది విద్యార్థులు పాల్గొనినట్లు పాజెక్ట్ మేనేజర్ బి. బాలుప్రవరాఖ్య తెలిపారు. జిల్లాస్థాయిలో విజయం సాధించిన టీమ్ను రాష్ట్రస్థాయి పోటీలకు పంపుతారని వారు తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి మరియు ప్రిన్సిపల్ డా? జి. రాజ్ కుమార్ పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికేట్స్ మరియు బహుమతులు అందజేసారు. ఈ కార్యక్రమంలో టాస్క్ రిలేషన్ షిప్ మేనేజర్ పి. దినేష్, ప్రాజెక్ట్ మేనేజర్ బి. బాలుప్రవరాఖ్య, హెడ్ఫొల్డ్ హై ఫౌండేషన్ సీనియర్ మేనేజర్ యన్. అర్జున్, గేమిఫైంగ్ ఎడ్యుకేషన్ ఫౌండర్ శ్రీరామ్ సంకీర్త్, కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, డా౹ఎం యస్. శ్రీనివాసరావు, హెచ్.ఒ.డి.లు, ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ సెల్ ఇంచార్జి డా? స్ఫూర్తి, అశ్వని, హరిణి, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉజ్జీవంగా సాగిన కరుణ గిరి మహోత్సవాలు

- **రెండు తెలుగు రాష్ట్రాల నుండి తరలివచ్చిన క్రైస్తవులు**
- **ఖమ్మం బిషప్ డా.సగిలి ప్రకాష్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు**

వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి





ఖమ్మం నగరంలోని కరుణగిరి పుణ్యక్షేత్రంలో మహోత్సవాలు ఉజ్జివంగా, ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన క్రైస్తవులు వేలాదిగా ఈ మహోత్సవాలకు హాజరవుతున్నారు. ఖమ్మం ఆర్ సీ ఎం బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ నేతృత్వంలో మహోత్సవాల సందర్భంగా ప్రత్యేక ప్రార్థన నిర్వహిస్తున్నారు. ప్రత్యేక దివ్య బలి పూజ నిర్వహించి, కరుణగిరిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. బైబిలు వాక్యముల ద్వారా ప్రత్యేక వాక్య పరిచర్య అందించిన బోధకులు ఫాదర్ బెన్నీ. బాధలతో కన్నీటిలో ప్రభువు లేవనెత్త తాడని బైబిల్లో ఉన్న వాగ్దానములు ద్వారా తెలియపరిచిన బోధకులు. రెండవ రోజు కరుణ గిరి క్షేత్రం యాత్ర మహోత్సవాలు సందర్భంగా క్రైస్తవ భక్తులు రెండు తెలుగు రాష్ట్రాల నుండి వేలాదిగా హాజరైనారు. వారిని స్వస్థత ప్రార్థన ద్వారా ప్రార్ధించి దీవెనలు అందజేశారు ఈ కార్యక్రమంలో కర్లగిరి డైరెక్టర్ ఫాదర్ మాథ్యూ , పలువురు ఫాదర్లో, సిస్ట ర్ లు,సంఘస్తులు ప్రజల్లో పాల్గొన్నరు. కార్యక్రమం బిషప్ సగిలి ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.

# జిల్లా స్థాయి ఐడియాథాన్ విజేతగా యస్.బి.ఐ.టి




ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్

శుక్రవారం జరిగిన జిల్లా స్థాయి ఐడియాథాన్ పోటీలలో 10 కళాశాలలు పాల్గొనగా యస్.బి.ఐ.టి. కళాశాల ప్రథమ మరియు ద్వితీయ బహుమతులతో విజేతగా నిలిచింది. ఈ పోటీలలో మొదటి 10 ఆలోచనలను ఎంపిక చేసి సర్టిఫికేట్స్ అందించారు. మొదటి 5 టీమ్ను తదుపరి రాష్ట్రస్థాయి పోటీలకు పంపనున్నట్లు టాస్క్ సిబ్బంది తెలియచేసారు. వీరిలో ఆర్. సాత్విక్ బృందం మొదటి స్థానంలో నిలవగా, బఖార్ అలీ మునీబ్ బృందం ద్వితీయ స్థానంలో, పి. శిరీష బృందం త్వితీయ, సింధుప్రియ బృందం నాల్గవ స్థానంలో మరియు కె. రజని బృందం ఐదవ స్థానంలో నిలిచినట్లు వారు ప్రకటించారు.

## 30 రోజుల్లో పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియ పూర్తి చేయాలి

- **జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**






ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

30 రోజుల్లో పెండింగ్ లో ఉన్న 70 వేల ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్.ఆర్.ఎస్. పై జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి పాల్గొన్నారు. ఇంటర్ పరీక్షల నిర్వహణ, ఎల్ఆర్ఎస్ పై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సమీక్ష నిర్వహించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఇంటర్ పరీక్ష కేంద్రాలలో ఎవరికి సెల్ ఫోన్ అనుమతి లేదని, పరీక్షలు సజావుగా నిర్వహించాలని సీఎస్ శాంతి కుమారి తెలిపారు. భూముల క్రమబద్ధీకరణ ప్రక్రియను ప్రభుత్వం సులభతరం చేసిందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అధికారులతో మాట్లాడుతూ రెవెన్యూ , ఇరిగేషన్, టౌన్ ప్లానింగ్ అధికారులు కలిసి బృందంగా పని చేస్తేనే ఎల్ఆర్ఎస్ లో పురోగతి సాధ్యమని అన్నారు. శనివారం అదనపు కలెక్టర్, తహసిల్దార్, ఎంపిడిఓ, ఎంపీఓ, సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించాలని కలెక్టర్ అన్నారు. జిల్లాలో 70 వేల ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తుల ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉందని, ప్రతి రోజు ఎంత మేరకు దరఖాస్తులు పరిష్కరించవచ్చు పరిశీలించి, ప్రతి బృందానికి లక్ష్యాలు నిర్దేశించాలని కలెక్టర్ తెలిపారు. పనుల పురోగతిని కలెక్టర్ గా తాను ఎప్పటికప్పుడు సమీక్షిస్తానని, 30 రోజుల వ్యవధిలో 70 వేల దరఖాస్తుల ప్రక్రియ పూర్తి కావాలని అన్నారు. 9 వేల ఎల్.ఆర్.ఎస్. దరఖాస్తులను జిల్లాలో ఆమోదించామని అన్నారు. ఎల్.ఆర్.ఎస్. క్రమబద్ధీకరణ లేని పక్షంలో అక్రమ నిర్మాణాల తొలగింపు ఉంటుందని, నిర్మాణాలకు అనుమతి ఉండదని వారిని ఫాలో అప్ చేయాలని కలెక్టర్ సూచించారు. మార్చి 5 నుంచి మార్చి 25 వరకు ఇంటర్ పరీక్షల నిర్వహణకు జిల్లాలో కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసి సజావుగా నిర్వహించాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని అన్నారు. విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగునీరు అందించాలని, పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం ప్రత్యేక ఆర్టీసీ బస్సులు నడపాలని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని, ప్రత్యేక బస్సులను నడపాలని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు, కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది, ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిపిఓ ఆశాలత, డిఎం%ఓ%హెచ్ఓ డా. కళావతి బాయి, ఆర్డీవోలు నరసింహా రావు, ఎల్. రాజేందర్, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు, ఆర్టిసి, ఇతర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యువత చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలి

- ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్





వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి

దుమ్ముగూడెం పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం నుండి ములకపాడు క్రీడా మైదానంలో మొదలయిన మండల స్థాయి వాలీబాల్ పోటీలను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఎస్పీ గారితో పాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్ పరితోష్ పంకజ్ ఐపిఎస్,ఏఎస్పీ భద్రాచలం విక్రాంత్ సింగ్ ఐపిఎస్ లు పాల్గొన్నారు.నాలుగు రోజులు పాటు జరగనున్న ఈ మండల స్థాయి వాలీబాల్ పోటీలలో 54 టీమ్ లు పాల్గొననున్నాయి.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ గారు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లోని యువత చదువుతోపాటు క్రీడల్లోను రాణిస్తూ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.దుమ్ముగూడెం మండలంలోని ఏజెన్సీ ప్రాంత యువత కోసమే సుమారుగా రెండు కోట్ల రూపాయల వ్యయంతో పోలీసుల ఆధ్వర్యంలో స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.త్వరలోనే స్పోర్ట్స్ కాంప్లెక్స్ ను ప్రారంభించనున్నామని తెలియజేశారు.దుమ్ముగూడెం మండలం నుండి యువత క్రీడల్లో జాతీయస్థాయి వరకు చేరుకొని ఈ ప్రాంతానికి,జిల్లాకి,రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని ఆశించారు.జిల్లాలోని మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో నివసించే ఆదివాసి ప్రజల అభివృద్ధి మరియు సంక్షేమమే జిల్లా పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా తెలియజేశారు.ఏజెన్సీ ప్రాంతాల్లోని ప్రజలకు మరింత చేరువయ్యేలా పోలీసు శాఖ తరపున వివిధ రకాల కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.యువత దురలవాట్లకు దూరంగా ఉంటూ మంచిగా చదువుకొని తమ తల్లిదండ్రులకు ఈ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు.ఇటీవల అండర్-19 మహిళల క్రికెట్ వరల్డ్ కప్ లో అత్యద్భుత ప్రతిభ కనబరిచి ఇండియా కప్ ను సాధించడంలో కీలక పాత్ర పోషించిన గొంగిడి త్రిష కూడా మన జిల్లా ఏజెన్సీ ప్రాంత వాసి కావడం ఎంతో గర్వకారణం అని తెలిపారు.క్రీడాకారులందరూ అలాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని మంచి పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు.అదేవిధంగా ప్రజలందరూ సైబర్ నేరాల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.అనంతరం పోక్సో కేసులలోని నిందితులకు ప్రస్తుత చట్టాలప్రకారం ఏ విధమైన శిక్షలు అమలు అవుతున్నాయో వివరించారు.ఈ వాలీబాల్ మండల స్థాయి టోర్నమెంటును అద్భుతంగా ఏర్పాటు చేసిన దుమ్ముగూడెం పోలీసులను మరియు భద్రాచలం ఏఎస్పీ గారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో 141 అసిస్టెంట్ కమాండెంట్ రేవతి అర్జునన్,దుమ్ముగూడెం సిఐ అశోక్,ఎస్సైలు వెంకటప్పయ్య,గణేష్ లు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం ఇళ్ళ సమస్యను రాష్ట్ర సమస్యగా భావిస్తాం

- త్వరలో ముఖ్యమంత్రిని కూడా కలుస్తాం
- సమిష్టిగా పోరాడి జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలను సాధించుకుందాం
- టియుడబ్ల్యుజె(ఐజెయు) రాష్ట్ర కార్యదర్శి కె. రాంనారాయణ
- ఉద్యమం ద్వారానే ఇళ్ళ స్థలాలను సాధించుకుందాం:ఆకుతోట ఆదినారాయణ
- జిల్లాలోని జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల కోసం పోరాడుద్దాం:పల్ల కొండల్ రావు



ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను రాష్ట్ర సమస్యగా భావించి రాష్ట్ర స్థాయిలోకూడా తాము కోట్లాడుతామని టియుడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాంనారాయణ తెలిపారు.శుక్రవారం జెడ్పి అతిథిగ్రహంలోజరిగిన జిల్లా కేంద్ర పాత్రికేయుల ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడ్తూ రెండు దశబ్దాల తరువాత గత ప్రభుత్వం జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలను మంజూరు చేస్తూజివోను జారీ చేసి స్థలాన్ని కేటాయిస్తే ప్రస్తుత ప్రభుత్వం వాటిని మంజూరు చేయకుండా కాలయపన చేయాడాన్ని ఆయన అభ్యంతరం పెట్టారు.రాష్ట్రంలోని జర్నలిస్టులంతా ఖమ్మం వైపు చూస్తున్నారని సమాచార శాఖ మంత్రి ఈ జిల్లాకు చెందిన వారైనప్పటికి జర్నలిస్టుల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదన్నారు.సమాజహితం కోసం సేవలు అందిస్తున్న జర్నలిస్టులు నిరుపేదలు అయినప్పటికి వారికి ఉచితంగా భూమి ఇవ్వడం లేదని ప్రభుత్వ మార్కెట్ విలువకే జర్నలిస్టులు భూమిని కొనుకుంటున్నారనే విషయాన్ని మంత్రులు విస్మరించరాదన్నారు.జిల్లాలో ముగ్గరు మంత్రులు అందులో కీలక శాఖలు కలిగిన ఈజిల్లాలో జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను పరిష్కరించేందుకు చొరవ చూపకపోవడం బాధకరమన్నారు.ప్రస్తుత ప్రభుత్వం తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశాన్ని కూడా పొందిపర్చినందునా ఖమ్మం జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇచ్చి జర్నలిస్టుల పక్షపాతిగా నిలవాలని ఆయన సూచించారు.సుప్రీంకోర్టు తీర్పు పై ఇంకా లోతుగా ఆధ్యాయం చేయాల్సిన అవసరం ఉందని,అయినప్పటికి ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను రాష్ట్ర సమస్యగా భావించి ఇళ్ళ స్థలాలు ఇతర అంశాలపై త్వరలో ముఖ్యమంత్రిని కూడా కలుస్తామన్నారు.మంత్రులు దిగివచ్చి జర్నలిస్టులకు అనుకూలంగా నిర్ణయం తీసుకుంటే మంత్రులను జర్నలిస్టుల కుటుంబాలు గుండెలో పెట్టుకుంటారని లేదంటే ఆందోళన బాట పట్టుతామన్నారు చరిత్రలో పోరాటం చేయకుండా ఏ సమస్య పరిష్కారం కాలేదనే నగ్న సత్యాన్ని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఖమ్మం నగర జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలే కాకుండా జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో పనిచేసే అర్హులైన జర్నలిస్టులదరికి ఇళ్ళ స్థలాలు ఇవ్వాలనే డిమాండ్ తో ప్రత్యక్ష కార్యచరణకు జర్నలిస్టులంతా సిద్దం కావాలని ఆయన ఈ సందర్బంగా పిలుపునిచ్చారు. మీడియా అకాడమి చైర్మన్ గా కె శ్రీనివాస్ రెడ్డి ప్రభుత్వంలో ఉన్నప్పటికి జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కాకపోతే ఉద్యమవైపే పయనిస్తామన్నారు. ఇళ్ళ స్థలాలతో పాటు అక్రిడేషన్లు,హెల్త్ కార్డులు ఇతర సమస్యలపై ప్రభుత్వంపై పోరాడుతామన్నారు. జర్నలిస్టులంతా ఐకమై లక్ష్యం వైపు పయనించాలన్నారు. టియుడబ్ల్యుజె టిజెఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ మాట్లాడ్తూ ఖమ్మం జర్నలిస్టుల ఇళ్ళ స్థలాలను సాధించేందుకు దశలవారిగా పోరాటమే శరణ్యమన్నారు. ఖమ్మం తోపాటు జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులందరికి కూడా ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఖమ్మం నగరంలోని జర్నలిస్టుల్లో అర్హులైనవారందరికి హౌజింగ్ సోసైటీ సభ్యత్వం ఇవ్వాలని సూచించారు.కొంత మందిని హౌజింగ్ సోసైటిని చంపాలని చూస్తున్నారని కాని జర్నలిస్టులంతా కలిసి ఈ సోసైటిని రక్షించుకోవాలని కోరారు. టిడబ్ల్యుజెఎఫ్ జిల్లా అధ్యక్షులు పల్లా కొండల్ రావు మాట్లాడ్తూ ఖమ్మంజిల్లాలో అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇప్పటికి చాలా సార్లు మంత్రులను కలిశామని అయినప్పటికి పట్టించుకోవడం లేదని,సుప్రింకోర్టు తీర్పు పేరుతో కాలయాపన చేస్తున్నందునా ఉద్యమబాట పట్టడమే సరైన మార్గమని ఆయన అన్నారు. ఖమ్మం నగరంతో జిల్లాలోని అన్ని మండలాల విలేఖర్ల సమస్యపై కూడా అన్ని యూనియన్లు కలిసికట్టుగా ఉద్యమించాలన్నారు. టియుడబ్ల్యుజె ఐజెయు ఖమ్మంజిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టియుడబ్ల్యుజె ఐజెయు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ రావు.రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావ్,స్థంభాద్రి హౌజింగ్ సోసైటి ఉపాధ్యక్షులు మైసా పాపారావు,కోశాధికారి వై సాంబశివరావు,డైరెక్టర్ పి వి సత్యనారాయణతో పాటు పాత్రికేయ మిత్రులు మైనోద్దిన్, నామ పురుషోత్తం,పసుపులేటి సత్యనారాయణ, ఎం ఉపేందర్,గుద్దేట్టి రమేశ్ బాబు, చెరుకుపల్లి శ్రీనివాసరావు, కళ్యాణ చక్రవర్తి,గోసుల నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అద్భుతం ఆ చిన్నారుల ఆలోచనలు

- ఆకట్టుకున్న సైన్స్ ప్రయోగాలు
- ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



ఫిబ్రవరి 28 జాతీయ సైన్స్ దినోత్సవాన్ని త్రివేణి పాఠశాలలో ఘనంగా జరుపుకున్నారు. సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు అనేక రకాలైన ప్రాజెక్టు నమూనాలను తయారుచేసి ప్రదర్శనకు ఉంచారు. సహజ నీటి శుద్ధి పద్ధతులు, కృత్రిమ అవయవాల నిర్మాణం రోబోటిక్ ఇంజనీరింగ్ టెక్నిక్స్ ఆహార పదార్థాల కల్తీ నివారణ శరీర అవయవాల పనితీరును తెలిపే మోడల్స్ ఇంకా అనేక రకాలైన జీవనమునాలను విద్యార్థులు ప్రదర్శించారు. నిన్న నిర్వహించిన త్రివేణి ప్రైమరీ విద్యార్థుల సైన్స్ ఎగ్జిబిషన్ కి మీ ముఖ్య అతిథిగా జిల్లా సైన్స్ ఆఫీసర్ జగదీష్ మరియు కృష్ణవేణి కాలేజీ ఐఐటి కెమిస్ట్రీ ఉపాధ్యాయులు లక్ష్మణ్ పాల్గొని చిన్నారులు చేసిన సైన్స్ నమూనాలను ఆసక్తి గా తిలకించారు. ఈ రోజు త్రివేణి హైస్కూల్ విద్యార్థులు చేసిన నమూనాలను చూడటానికి నేషనల్ చిల్డ్రన్ సైన్స్ కోఆర్డినేటర్ శ్రీ E. వెంకటేశ్వర్లు గారు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ సర్ సివి రామన్ భౌతిక శాస్త్రానికి చేసిన సేవకు గాను వారు పొందిన నోబెల్ బహుమతి ద్వారా ప్రపంచానికి భారతీయ శాస్త్రవేత్తల యొక్క గొప్పతనాన్ని చాటి చెప్పారని ఇప్పుడున్న ఆధునిక వైద్య శాస్త్రానికి సర్ సివి రామన్ కనిపెట్టిన రామన్ ఎఫెక్ట్ అనేటువంటిది ఎంతో ఉపయోగపడుతుందని రోగనిర్ధారణ పరీక్షలలో దీని పాత్ర గొప్పదని అన్నారు విజ్ఞాన శాస్త్రం మానవుని యొక్క జీవనమని మనిషి జీవితంలోని ప్రతి క్షణం ప్రతి విషయము, విజ్ఞాన శాస్త్రముతో ముడిపడి ఉన్నవని విద్యార్థులు ప్రతి విషయాన్ని ఎందుకు ఏమిటి ఎలా అనే పరిశోధనాత్మక ధోరణిలో నేర్చుకోవాలని అన్నారు. అనంతరం సైన్స్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్స్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జాతీయ ఉద్యాన ప్రదర్శనలో జిల్లా రైతులు...

- ఉద్యాన, పట్టు పరిశ్రమ జిల్లా అధికారి ఎం వీ మధుసూదన్
- మంత్రి తుమ్మల చొరవతో 25 మందికి అవకాశం







**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



రాష్ట్ర మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సూచన ప్రోత్సాహం సలహాతో జిల్లాకు చెందిన 25 మంది రైతులకు జాతీయ ఉద్యాన మహా ప్రదర్శనలో పాల్గొనేందుకు అవకాశం వచ్చిందని ఉద్యాన పట్టు పరిశ్రమ జిల్లా అధికారి ఎంవి మధుసూదన్ తెలిపారు. ఇందుకుగాను బెంగళూరు జాతీయ ఉద్యాన ప్రదర్శనలో ఖమ్మం జిల్లా రైతులు పాల్గొన్నారు. శుక్రవారం నుండి బెంగళూరులోని జాతీయ ఉద్యాన పరిశోధనా స్థానంలో మూడు రోజులపాటు జరిగే జాతీయ ఉద్యాన మేళా 2025 సందర్భంగా దేశంలోని నలుమూలల నుండి వివిధ రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున శాస్త్రవేత్తలు, ఉద్యాన అధికారులు పాల్గొన్నన్నారు. రాష్ట్ర వ్యవసాయ మంత్రివర్యులు మంత్రి నాగేశ్వరావు ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా నుండి జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో 25 మంది అభ్యుదయ రైతులు పాల్గొన్నారు. వివిధ రకాల కంపెనీ సంస్థల స్టాళ్లను ఏర్పాటు చేశారు. దీనితోపాటు అనేక రకాల పండ్లు పూలు, కొత్త వంగడాలు సంబంధించిన క్షేత్ర ప్రదర్శన చేసినారు. రైతులు ఎన్నో తెలియని విషయాలను తెలుసుకొన్నారు మరియు కూరగాయలకు సంబంధించిన నాటు రకాలను నర్సరీ మొక్కలను కొనుగోలు చేయడం జరిగింది. ఉద్యాన ప్రదర్శనకు జిల్లా నుండి ఖమ్మం ఉద్యాన అధికారి జి.నగేష్ మరియు 25 మంది అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యంగా

- చిత్తశుద్ధితో పని చేయాలి.....
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**





ఆధునిక విద్యలో మార్పులను అవగతం చేసుకొని ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లల జీవితాలలో స్పష్టమైన మార్పు సాధించే దిశగా ఉపాధ్యాయులు తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎన్నెస్పీ కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు విద్యా శాఖ ఆధ్వర్యంలో డిఎస్సి–2024 ద్వారా ఇటీవల నియామకమైన ప్రభుత్వ ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. బోధన అంశాలు తెలుగు, గణితం, ఇంగ్లీష్, ఈవీఎస్ బోధన, పాఠశాల, తరగతి గదులలో ఉన్న వనరులను సద్వినియోగం, స్వయంగా సౌకర్యాలు సృష్టించుకొని విద్యార్థులకు అందించే ఆధునిక విద్య వ్యవస్థ పై నూతన ఉపాధ్యాయులకు కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. నూతనంగా విధులలో చేరిన ఉపాధ్యాయులను ఈ మూడు నెలల్లో బోధన అనుభవాలు, పాఠశాల పరిస్థితులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల విద్య పై కొత్త టీచర్లు తమ, తమ అభిప్రాయాలను కలెక్టర్ తో పంచుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, పోటీ ప్రపంచంలోని మార్పులకు సమానంగా ప్రతి పౌరుడుకి విద్య అందాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రాథమిక విద్యపై దృష్టి సారించిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంటే ఆలయాలతో సమానమని, మన అమ్మ, నాన్న అదే పాఠశాలలో చదివి గొప్ప స్థాయికి ఎదిగారని తెలిపారు. సగటు మనిషి జీవితాన్ని అమ్మ, నాన్నల కంటే అధికంగా ప్రభావం చేసే అవకాశం ఉపాధ్యాయుడికి దొరుకుతుందని అన్నారు. మంచి చదువుతోనే అందరికీ సమాన అవకాశాలు అందే దిశగా ప్రయాణం జరుగుతుందని, ప్రభుత్వ ఉపాధ్యాయులు సమాజానికి వెలుగునిచ్చేవారని, అసమానతలను తొలగించడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషిస్తారని తెలిపారు. ఉపాధ్యాయులు తమ కెరీర్ లో పిల్లల కోసం పని చేస్తున్నామన్న అంశాన్ని దృష్టిలో ఉంచుకోవాలని, తరగతి గదిలో ఉన్న విద్యార్థులతో రాబోయే 10 సంవత్సరాలు గడిపిన తర్వాత వారిలో ఎంత మందిని ప్రయోజకులు చేశారు, ఎంత మంది విద్యార్థులు వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితులు బాగు చేశారు, ఎంత మంది విద్యార్థులను దేశం గర్వించ దగ్గ పౌరులుగా తీర్చిదిద్దారు అనే దానిపైనే ఉపాధ్యాయుని విజయం దాగి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో పని చేసే ఉపాధ్యాయులకు మరింత బాధ్యత ఉంటుందని, బడుగు, బలహీన వర్గాల పిల్లలు అధికంగా మన పాఠశాలలో చదువుతారని, వీరిలో కసి పెంచి జీవితంలో పెద్ద స్థాయికి చేరేలా చూడాలని, పిల్లలు పెద్ద, పెద్ద ఆశయాలు పెట్టుకునేలా మన ఉపాధ్యాయులే నిరంతరం ప్రోత్సహిస్తూ ఉండాలని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో క్రమ పద్ధతిలో అవసరమైన మేర మౌళిక వసతులు కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. మనం వెళ్లే పాఠశాలలో ఆశించిన స్థాయిలో మౌళిక వసతులు, పిల్లలు, తల్లిదండ్రుల నుంచి స్పందన రాకపోయినా నిరుత్సాహ పడకుండా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. జీవితంలో భవనాలు కట్టడం, పెద్ద, పెద్ద వాహనాలు కొనడం, పదోన్నతులు సాధించడం విజయాలు కావని, మనం ఎంత మంది విద్యార్థుల జీవితాలను ప్రభావితం చేశాం అనేది కీలకమని కలెక్టర్ వివరించారు. అమ్మాయి చదివితే తరతరాలుగా కుటుంబాలు బాగుపడతాయని, బాలికలను చదివిస్తే సమాజంలోనే మార్పు వస్తుందని ఈ అంశాన్ని జ్ఞాపకం పెట్టుకోవాలని కలెక్టర్ తెలిపారు.అమెరికా, కెనడా వంటి దేశాలు సైతం వైఫల్యం పొందిన చంద్రయాన్ ప్రాజెక్టులను ఇస్రో సైంటిస్టులు విజయవంతం చేశారని, అటువంటి సైంటిస్టులు అధికంగా ప్రభుత్వ పాఠశాలలోనే చదివారని అన్నారు. చంద్రయాన్ లో పని చేసిన శాస్త్రవేత్తల ఎదుగుదలకు కారణం ప్రభుత్వ ఉపాధ్యాయుడేనని, ఇది మీరంతా గుర్తుంచుకోవాలని అన్నారు. మన జిల్లాలో విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల హాజరు శాతంపై శ్రద్ధ పెట్టామని అన్నారు. విద్యార్థుల సామర్థ్యం ముందుగా పరీక్షించి దానిని పెంచేందుకు దృష్టి సారించాలని అన్నారు. ఉన్న వనరులను ఉపయోగించుకొని ప్రతి పాఠ్యాంశం విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధన పద్ధతులు అలవర్చు కోవాలని, వారి జీవితంలో మార్పు తీసుకురావడమే లక్ష్యంగా కృషి చేయాలని, చిన్న చిన్న నిరుత్సాహాలకు కృంగిపోవద్దని అన్నారు. రాబోయే సమాజానికి గట్టి పునాది వేసే బృహత్తర బాధ్యత మీపై ఉందని ఇది ఎప్పటికీ మరువవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డిఈవో సోమశేఖరశర్మ, మండల విద్యా శాఖ అధికారులు, నూతన ఉపాధ్యాయులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రికి పీడీఎస్ యూ లేఖలు



**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్ యూ ఆధ్వర్యంలో పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయాలని రాష్ట్ర బడ్జెట్ లో విద్యారంగానికి 20% నిధులు కేటాయించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రికి భారీ సంఖ్యలో విద్యార్థులు లేఖలు పంపించారు.
ఈ సందర్భంగా ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ మాట్లాడుతూ విద్యార్థులకు న్యాయంగా రావలసిన ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ 8500 కోట్ల రూపాయలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని విడుదల చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. స్కాలర్షిప్ రాక పేద విద్యార్థులు వారు చదువులను మధ్యలోనే ఆపివేసే ప్రమాదం ఉందన్నారు. పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ కోసం అనేక విధాలుగా ఆందోళన చేసినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం స్పందించడం లేదని అందుకే ఈరోజు ముఖ్యమంత్రికి నేరుగా లేఖలు పంపించామన్నారు. నిధులు లేక ప్రభుత్వ విద్యాసంస్థలు సమస్యల వలయంలో చిక్కుకున్నాయని కనీసం మౌలిక సదుపాయాలు లేవని అన్నారు. ఇంకోవైపు కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా ఫీజుల దోపిడీని చేస్తున్నాయని ప్రభుత్వ విద్యా సంస్థల్లో సౌకర్యాలు లేకపోవడంతో విద్యార్థులందరూ కార్పొరేట్ విద్యాసంస్థల వైపు మొగ్గు చూపుతున్నారన్నారు. ఇది చాలా ప్రమాదకరమని భవిష్యత్తులో ప్రభుత్వ విద్యాసంస్థల మనుగడ కష్టమవుతుందన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడడానికి రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి బడ్జెట్లో కనీసం 20శాతం నిధులు కేటాయించాలని కోరారు. తక్షణ అవసరం కాకున్నారాష్ట్ర ప్రభుత్వం రీజనల్ రింగ్ రోడ్డు, మూసి ప్రక్షాళన వంటి వాటికి వేలకోట్ల రూపాయలను కేటాయిస్తుందని వాటిని విద్యారంగానికి కేటాయిస్తే పేద విద్యార్థులు చదువుకొని అన్ని రంగాల్లో ముందుకు వస్తారన్నారు. మంత్రులకి ఎమ్మెల్యేలకి ప్రజా ప్రతినిధులు లక్షల్లో వేతనాలు పొందుతూ పేద విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లను విడుదల చేయకపోవడం శోచనీయమన్నారు. 14 నెలల కాంగ్రెస్ పాలనలో ఒక్క రూపాయి విడుదలకు చేయకపోవడం విద్యార్థుల పట్ల తీవ్రమైన నిర్లక్ష్యాన్ని వహించడమే అన్నారు. పెండింగ్లో ఉన్న బాకాయలను విడుదల చేయకపోతే బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర అసెంబ్లీని అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యూ నాయకులు. వెంకటేష్ రవికుమార్ కౌసల్య మహేష్ ప్రశాంత్ శ్రీకాంత్ మనిషి అశ్విని వెంకటేష్ సంపత్ పాల్గొన్నారు..

## భవితకు పునాది విద్య సూర్యదేవర అజితల

**ఖమ్మం ఎడ్యుకేషన్, కెరటం న్యూస్**



సమాజ ప్రగతికి విద్య పునాది, విద్య ద్వారానే జగతి ప్రగతి మార్గాన పయనిస్తుందని బాలాజీనగర్ ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యాయిని సూర్యదేవర అజిత అన్నారు.శుక్రవారం బాలాజీన గర్ ఉన్నత పాఠశాల పదవ తరగతికి చెందిన 24 మంది విద్యార్థులకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సమకూర్చిన పరీక్షల సామాగ్రి పంపిణీ కార్యక్రమంలో పాల్గొని అజిత మాట్లా డారు. పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్కార్యక్రమాలు ప్రభుత్వ విద్యా వ్యవస్థకు వెన్నుదన్నుగా ఉన్నాయని, విద్యార్థులు పదవతర గతిలో మంచిఫలితాలు సాధించాలని ప్రధానోపాధ్యాయిని అజిత విద్యార్థులను కోరారు. ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు పరిశ సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ అన్నివేళలా అండదండలు అందిస్తుందని ట్రస్ట్ ఫౌండర్, ఛైర్మన్ పరిశపుల్ల య్య చెప్పారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, శ్యాంసుందర్, రాములు, భారతి, కస్తూరిగాంధీ, ఝాన్సీ రాణి, రాజశేఖర్, కైలాసరావు, నాగిరెడ్డి, శేఖర్ బాబు, రజియాభాను, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.